స్వచ్ఛ్ ట్రక్ ప్రారంభం

ధారూరులో స్వచ్ఛ్ ట్రక్ వాహనాన్ని ప్రారంభించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

ధారూరు, మార్చి 22 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ్ ట్రక్ వాహనాన్ని శనివారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా కో-అర్డినేటర్ వడ్ల నందు, ధారూరు మండల అధ్యక్షుడు రాజునాయక్, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నరోత్తం రెడ్డి, రాములు, సుధాకర్,రమేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు పరిష్కరించాలి

పరిగి : పరిగి పరిసర ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి అవసరమైన చోట్ల బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటు, ఇతర చర్యలు చేపట్టాలని టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు వేముల పెంటయ్యగుప్తా కోరారు. ఈ మేరకు శనివారం చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి ఎంపీ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

నవాబుపేట, మార్చి 22 : మండల కేంద్రంలో శనివారం వడగండ్ల వర్షం కురిసింది. దీంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొంన్నారు. ప్రభునగర్ వెళ్లే దారిలో ఓ చెట్టు, చిట్టిగిత్త రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఓ చెట్టు విరిగిపడింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అప్రమత్తమై చర్యలు తీసుకున్నారు.

PUBLIC NOTICE

The general public here by informed that my client **Sri. A. ANJAIAH, S/0. Late. A. MUTHAIAH,** aged about 65 years, Occupation: Business, Presently Residing at: P. No. 12/1, Road No.5, Sainath Colony, Mansoorabad, Ranga Reddy District, Telangana State-500068. Aadhaar No. 3857 1224 3963, Mobile No. 9908452880, that my client already purchased the Open Land bearing Plot No.646, admeasuring 200 Sq. Yards or 167.23 Sq. Mtrs., In Survey No's. 7, 8, 9, 10, 11, 12/A, 12/1A, 12/C and 12/12E, Situated at PIGLIPUR VILLAGE, Abdullapurmet Revenue Mandal, Formerly Under Hayathnagar Revenue Mandal, Piglipur Grampanchayath, Ranga Reddy District, Bounded by North — Plot No. 645, South — Plot No. 647, East —25' Wide Road, West — Plot No. 661, having purchased the same property from: RAMASANI ANJI REDDY, S/O. PAPAIAH, AND OTHERS, Represented by their G.P.A. Holder: Sri. B. PANDARAIAH, S/o. RAMACHANDRAIAH, through Registered Vide Sale Deed Document No. 7730/1993, Book-I, Volume No. 4155, at pages: 133, dated: 05-August-1993, Regd. at S.R.O. Hyderabad East, of valuable sale consideration amount, was misplaced On 09th December 2024, at approx 11:30 am to 12:30 am, I went from our residency to Abdullapurmet SRO Building, Ranga Reddy District, Telangana State, and the above Document was misplaced in the Xerox Center near SRO Building, Abdullapurmet, I recognized I left my Document Folder, there was my above referred property one of the SALE DEED Original Document No. 7730/1993, was misplaced by My client there was above referred property one of the SALE DEED Original Document No. 7730/1993, was misplaced by my client, if anybody is having objection with regard to the sale of the property then they shall contact the undersigned with relevant documents within in (7) seven days of this Publication, otherwise the parties will proceed for the registration of the property. Thereafter no objection will be entertained.

Sd/- **P. JANARDHAN**
Advocate
Off: H.No.5-4-1689, Shop No's. 9 & 10, S.R.O. Building, Vanasthalipuram, Ranga Reddy District (T.S).
Mobile No: 9391023823.

దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, మార్చి 22 : వికారాబాద్ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో బాబుసింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు విద్యార్హత 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. స్థానిక ఎమ్మార్సీలో సోమవారం సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు అందజేయాలన్నారు.

పెద్ద చెరువులోకి ఎవరూ వెళ్లొద్దు

దౌల్తాబాద్, మార్చి 23 : మండల కేంద్రంలోని పెద్ద చెరువులోకి ఎవరూ వెళ్లొద్దని అటవీ శాఖ అధికారి మహ్మద్ ఫారికొద్దీన్ సూచించారు. శుక్రవారం గ్రామస్తులకు మొసలి కనిపించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గజ ఈతగాళ్లను పిలిపించి మొసలిని పట్టుకుంటామని తెలిపారు. అప్పటివరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

- భూగర్భ జల శాఖ జిల్లా అధికారి రవిశంకర్
- ఘనంగా జల దినోత్సవం
- సుల్తాన్‌పూర్‌లో అవగాహన సదస్సు

పరిగి: అవగాహన సదస్సులో భూగర్భ జల శాఖ జిల్లా అధికారి రవిశంకర్

పరిగి, మార్చి 22 : ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని భూగర్భ జల శాఖ జిల్లా అధికారి రవిశంకర్ సూచించారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం పరిగి మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో సహాయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండాలంటే ప్రతి ఇంటి దగ్గర ఇంకుడుగుంత నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే పొలాల్లో చెక్‌డ్యామ్‌లు నిర్మాణం చేపట్టాలని చెప్పారు. వర్షపు నీరు వృథా కాకుండా, ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టుకొని భూమిలోకి ఇంకేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కుంటలు, చెరువులు కాపాడుకోవాలన్నారు. భూగర్భ జలాలపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సహాయ సంస్థ నిర్వాహకులు పాలేపల్లి నర్సింహులు, భూగర్భ జల శాఖ అధికారి శ్రీధర్, మండల విద్యాధికారి గోపాల్, అంబేద్కర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, ఎంవీఎఫ్ రాములు, గ్రామ కార్యదర్శి నర్సింగ్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట :నీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట : నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని బొంరాస్‌పేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం కాశయ్య తెలిపారు. వాటర్ దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల విద్యార్థులకు నీటి వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, చంద్రశేఖర్, అనిల్‌కుమార్, వెంకటయ్య, భవాని, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో రోజు సజావుగా పది పరీక్షలు

బషీరాబాద్ : పరీక్ష కేంద్రం వద్ద తహసీల్దార్ వెంకటేశ్

ధారూరు : పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

పరిగి, మార్చి 22 : పరిగి పట్టణంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షలకు శనివారం మొత్తం 1449 మందికి 1,441 మంది విద్యార్థులు హాజరయ్యారు. 8మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జెడ్పీహెచ్ఎస్ నం.1 పరీక్షా కేంద్రంలో 250 మందికి 249 మంది విద్యార్థులు, జెడ్పీహెచ్ఎస్ నం.2లో 243 మందికి 241 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 245 మందికి 243 మంది, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ బాలురలో 250 మందికి 248 మంది, సెయింట్ గాన్స్ గార్సియా పాఠశాలలో 168 మందికి 168 మంది, క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 147 మందికి 147 మంది, న్యూ బ్రిలియంట్ స్కూల్‌లో 146 మందికి 145 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారని ఎంఈవో గోపాల్ తెలిపారు.

విద్యార్థినికి అస్వస్థత

పదో తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థిని పరీక్షా హాల్‌లోనే అస్వస్థతకు గురై కండ్లు తిరిగి కింద పడిపోయిన ఘటన పరిగిలో జరిగింది. దోమ మండల పరిధిలోని ఊట్‌పల్లికి చెందిన విద్యార్థిని రిషిక పరిగిలోని జెడ్పీహెచ్ఎస్ నం.1లో పదో తరగతి చదువుకున్నది. పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ నం.2లో ఏర్పాటు చేసిన కేంద్రంలో శనివారం హిందీ పరీక్షకు విద్యార్థిని హాజరైన 5 నిమిషాల వ్యవధిలోనే అస్వస్థతకు గురై కింద పడిపోయింది. వెంటనే పట్టణంలోని సర్కార్ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. అనంతరం మళ్లీ విద్యార్థిని రిషిక హిందీ పరీక్ష రాసింది. విద్యార్థిని రెండు రోజుల నుంచి తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం.

పరీక్ష కేంద్రం తనిఖీ

బషీరాబాద్ : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ వెంకటేశ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఒక్క విద్యార్థి గైర్హాజర్

ధారూరు : పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం రెండో (హిందీ) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కెరెళ్లిలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 292మంది విద్యార్థులకు 291మంది హాజరయ్యారు. ఒక విద్యార్థి గైర్హాజయ్యారు. ధారూరు కేంద్రంలో 151మందికి 150 మంది, కెరెళ్లిలో 141 మందికి అందరూ హాజరయ్యారని కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

బస్సులు లేక విద్యార్థుల అవస్థలు

నవాబుపేటలో బస్సు సౌకర్యం లేక ఆటోల్లో వెళ్లేందుకు గుమిగూడిన విద్యార్థులు

నవాబుపేట, మార్చి 22 : పరీక్షల సమయంలో బస్సులు లేక విద్యార్థులు పలు అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. పరీక్షల సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని ఉన్నతాధికారులు సూచించినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పట్టణంలోని శివారెడ్డిపేటలోని వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ రంజాన్‌ను పురస్కరించుకుని శనివారం పేద ముస్లింలకు నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందజేశారు.
- వికారాబాద్, మార్చి 22

స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

షాద్‌నగర్‌టౌన్, మార్చి 22 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని షాద్‌నగర్ ఏబీవీపీ కార్యదర్శి నవీన్‌నాయక్, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. డిగ్రీ విద్యార్థులతో కలిసి పట్టణ ముఖ్యకూడలిలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలతో విద్యార్థులు కనీసం తమ సర్టిఫికెట్లను తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చందు, మహేందర్, నవీన్, సాయి, జశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీజీవోల సమస్యలు పరిష్కరించాలి

ఆదిబట్ల, మార్చి 22 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల (టీజీవో) సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు అన్నారు. శనివారం రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో టీజీవోల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే విడుదల చేయాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో గెజిటెడ్ అధికారుల సభ్యత్వ నమోదును ఏప్రిల్ నెలలోపు పూర్తి చేయాలన్నారు. ఐడీవోసీ కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 24 శాతానికి పెంచాలని మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేయాలని, పీఆర్‌సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీనేశ్‌కుమారి నోరీ, అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్, గంప శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నూతనగంటి వెంకట్, రేవతి, అలివేలు, బాలరాజు, జాయింట్ సెక్రటరీలు లక్ష్మన్, స్వామి, అనిత, మహేశ్వరి, సుజాత, శ్రవణ్‌కుమార్, రాకేశ్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు

తెలంగాణ.. మతసామరస్యానికి ప్రతీక

బొంపల్లిలో ఇఫ్తార్ విందుకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు

దోమ, మార్చి 22 : దేశంలోనే తెలంగాణ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి అన్నారు. దోమ మండల పరిధిలోని బొంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రభుత్వం అన్ని రకాల పడుగలను ఘనంగా నిర్వహించే సంస్కృతిని తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, హన్మంతునాయక్, మాజీ ఎంపీటీసీలు రాములు, నవాజ్‌రెడ్డి, ముస్లిం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థికసాయం

పట్లూర్‌లో యాదగిరి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

మర్పల్లి, మార్చి 22 : మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన చాకలి యాదగిరి ఫిబ్రవరి 10న అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.. 2005లో పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన తోటి స్నేహితులు యాదగిరి కుటుంబానికి అండగా నిలిచారు. స్నేహితులంతా కలిసి రూ.45,500 శనివారం ఆయన కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సోమశేఖర్, సురేశ్, నవీన్, రవిచంద్ర, చందు, రంజిత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తరలింపుపై ఫిర్యాదు

పోలీసులకు ఫిర్యాదు చేసిన వీర్‌శెట్టిపల్లి గ్రామస్తులు

తాండూరు రూరల్, మార్చి 22 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని శనివారం వీర్‌శెట్టిపల్లి గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామ సమీపంలోని కాగ్నా వాగులో నుంచి శుక్రవారం ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలించారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై డయల్ 100కు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న అగ్గనూర్‌కు చెందిన కొందరు గ్రామంలోకి వచ్చి జర్నప్పపై దాడి చేశారని గ్రామస్తులు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జీవన్గిలో వర్షానికి కూలిన ఇల్లు

బషీరాబాద్, మార్చి 22 : మండల పరిధిలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఓ ఇల్లు కూలిపోయింది. జీవన్గి గ్రామానికి చెందిన కుర్వ గోవింద్ ఇంటి ప్రహరీ కూలిపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు.

దవాఖానను సందర్శించిన మిర్యాలగూడ బృందం

షాద్‌నగర్‌టౌన్, మార్చి 22 : షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానను మిర్యాలగూడ ఏరియా దవాఖాన బృందం సభ్యులు డాక్టర్ ప్రజ్ఞారెడ్డి, స్వర్ణలత, విజయలక్ష్మి, చైతన్య, స్వాతి శనివారం సందర్శించారు. షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖాన నిర్వహణ ఎలా ఉందనే విషయాన్ని, వైద్యం కోసం దవాఖానకు వచ్చే ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలను తెలుసుకోవడానికి సందర్శించినట్లు తెలిపారు. దవాఖానలోని ఆఫీస్, శానిటేషన్, నిర్వహణ, హైజిన్ ప్రమోషన్, దవాఖాన ప్రహరీ, ఏకో ఫ్రెండ్లీ ఫెసిలిటీ తదితర వాటిని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. దవాఖానలో అందించే వైద్య సేవలను మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలోని అన్ని విభాగాలు, సదుపాయాలు బాగున్నాయని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి కె. లావణ్య భర్త కె. చంద్రశేఖర్, వయస్సు 23 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసము: అంతారం, షాబాద్ మండలం, జిల్లా రంగారెడ్డి, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించి నారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు, లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - మహబూబ్‌నగర్ జిల్లా రిజిస్ట్రారు అధికార ప్రాంతము, షాద్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ ప్రాంతము, కొందుర్గు మండలము, తూంపల్లి గ్రామ పంచాయితి వనంపల్లి గ్రామములో సర్వే నెం.86, 86ఈ2, 86ఈ1, 86ఎ2, 86ఎ3/2, 86ఎ4, 86ఎ3, ప్లాటు నెం.139 విక్రయించిన వైశాల్యము 120 చదరపు గజములు సమానమగు 100.33 చదరపు మీటర్లు. **హద్దులు : - తూర్పు :** ప్లాటు నెం.124. **పడమర :** 25 ఫీట్ల రోడ్డు. **ఉత్తరము:** ప్లాటు నెం.138, **దక్షిణము:** ప్లాటు నెం.140.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, ఉజ్జ జజిన్ భర్త యం.డీ. ఉస్మాన్, వయస్సు 25 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము రాకంచర్ల గ్రామం, పూడూర్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించి నారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - ఇం.నెం.3-4, దీని PTI No./ Assessment No.321037700 244 ఇట్టి ఇంటి యొక్క మొత్తం విస్తీర్ణం 2020.66 చ.గ.లు, ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ RRCలో నిర్మితమైన విస్తీర్ణం 435.50 చ.ఫీట్లు, మరియు ఇందులోగ్రౌండ్ ఫ్లోర్ యందు పై కప్పు ACC తో నిర్మితమైన విస్తీర్ణం 674.67 చ.ఫీట్ల మొత్తం కట్టడం విస్తీర్ణం 1110.17 చ.ఫీట్లు. ఇట్టి ఇల్లు రాకంచర్ల గ్రామం, తిర్మలపూర్ గ్రామ పంచాయతి, పూడూర్ మం॥, వికారాబాద్ జిల్లా. **హద్దులు : - ఉత్తరము:** మౌలాలి గుట్ట, **దక్షిణము:** రోడ్డు, **తూర్పు:** ఉమోళ్ల వెంకట్ మరియు శ్రీనివాస్ ఇండ్లు, **పడమర :** మౌలాలి గుట్ట.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి కమ్మదనం జ్యోతి భర్త కమ్మదనం శ్రీనివాస్ రెడ్డి, వయస్సు: 37 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసము ఉమేశంత్ గ్రామం, కొందుర్గ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించి నారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - ఖాళీ స్థలం 242 చదరపు గజములు, 202.33 చదరపు మీటర్లు, సర్వే నెం.86ఆ1/1, వనంపల్లి గ్రామం, గ్రామ పంచాయితి, జిల్లేడు చౌదరిగుడెం మండలం, రంగారెడ్డి జిల్లా. **హద్దులు : - ఉత్తరం:** మెహర్ రసియ బేగం గాలి భూమి, **దక్షిణం:** పరిగి, షాద్‌నగర్ ఆర్ & బి రోడ్డు, **తూర్పు:** మెహర్ రసియ బేగం గాలి భూమి, **పడమర:** ఎస్. రవీందర్ గాలి భూమి.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, అనమోని భాగ్యమ్మ భర్త అనమోని జంగయ్య, వయస్సు 50 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము: కురుమిద్ద గ్రామం, మాచారం మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించి నారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - ప్లాటు నెం.5, 167.00 చదరపు గజములు, సర్వే నెం.587/ఆ, కందుకూరు రెవెన్యూ గ్రామం, కొత్తగూడ గ్రామ పంచాయితి, కందుకూరు మండలం, రంగారెడ్డి సబ్ రిజిస్ట్రారు మహేశ్వరం.
హద్దులు : - ఉత్తరం: ప్లాటు నెం.4. **దక్షిణం:** ప్లాటు నెం.6, **తూర్పు:** 25"-00 వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.10.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, గోరుబావి ప్రమీల భర్త గోరుబావి భాస్కర్, వయస్సు : 29 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసము ఎ.సి కాలని, కొందుర్గు గ్రామం, మండలం కొందుర్గు, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించి నారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - ఖాళీ స్థలం భూమి సర్వే నెం.405A/1/1/1/2 మేరకు ఎ.00-0179 గుం.లు, 216.59 చ.గ.లు (or) 181.09 చ.మీటర్లు కొందుర్గు పడమర గ్రామం, మండలం కొందుర్గు, రంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్, ఫరూఖ్‌నగర్.
హద్దులు : - ఉత్తరం: ఐ. రత్నయ్య ప్లాటు